# యెరూషలేమునకు ప్రయాణం

## చదవడానికి నియమించినవి #20

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).
  K. గలిలయలో చివరి ఉపదేశం: సహోదరుల మధ్య సమస్యలు (మత్తయి 18:15–35).
  L. పరిచర్య యూదయకు మార్చబడింది (యోహాను 7:1; మత్తయి 19:1 చూడు).
    1. పర్ణశాలల పండుగకు వెళ్లుమని తన సహోదరులు ఆయనను కోరుట (యోహాను 7:2–9).
    2. యేసు యెరూషలేములో రహస్యంగా సంచరించుట (లూకా 9:51–56; యోహాను 7:10).
    3. మార్గములో: శిష్యత్వాన్ని గూర్చి బోధించుట (లూకా 9:57–62; మత్తయి 8:19–22 చూడు).
  M. యెరూషలేములో: పర్ణశాలలపండుగ.
    1. పండుగ మధ్యలో: దేవాలయమందు బోధించుట (యోహాను 7:11–36).
    2. పండుగలో అంత్యదినమందు : జీవజలమును గూర్చిన ఉపదేశము (యోహాను 7:37–52).
    3 పండుగ తరువాత : అధికమైన ఉపదేశము.
      ఎ. వ్యభిచారమందు పట్టుబడిన స్త్రీ (యోహాను 7:53–8:11).

### పరిచయం

సత్యపూరితమైన స్టడీ ఒక మలుపు తిరుగుతుంది, అంటే, గొప్ప గలిలయ పరిచర్య అంతంనుండి, పాలస్తీనాలో అన్ని భాగముల ముగింపు పరిచర్యకు ఆరంభంగా ఉంది.[1] ఈ ముగింపు పరిచర్య ఆరు మాసాలు కొనసాగింది – పర్ణశాలల పండుగనుండి తరువాత వచ్చే పస్కావరకు యిది కొనసాగింది.

ఈ పరిచర్యకు కీలకమైన వచనం లూకా 9:51: “ఆయన పరమునకు చేరు దినములు[2] సమీపిస్తున్నప్పుడు ఆయన యెరూషలేమునకు వెళ్లుటకు మనస్సు సిద్ధపరచుకొని.” తన ఆరోహణమునకు దినములు సంపూర్ణమైనప్పుడు, “ఆయన యెరూషలేమునకు వెళ్ల నభిముఖుడయ్యెను” (KJV చూడు). యూదయ, పెరయాలో యేసు పర్యటించడాన్ని మనం చూస్తాం, అయితే ఆలోచనలన్నీ రానున్న లేక వేచియున్న అతని మరణముపైననే కేంద్రీకరింపబడియుంది.[3] చెడుగు – మేఘమువలె కమ్ముకొని

రావడం ఆయన్ను ఆటంక పరచలేదు. ఆ అంధకారపు సంఘటనకు,[4] "యెరూషలేమువైపు క్రమముగా కృత నిశ్చయంతో నెమ్మదిగా నడిచి వెళ్ళాడు."

## శిష్యులకొరకైన అక్కర
## (మత్తయి 18:15-35)

ప్రభువుతో మనం దక్షిణ దిశకు వెళ్లకముందు, ఉత్తర భాగంలో కొంతసేపు ఆగి అక్కడ పరిచర్యను ముగించుదాం. గలిలయలో ఆయన చివరి చర్చ రాజ్యములో ఎవడు గొప్పవాడు అనే తీక్షణమైన వివాదం శిష్యులను కదిలించింది (మత్తయి 18:1; లూకా 9:46). దానికి ప్రభువు యొక్క ప్రత్యుత్తరములో తొలి భాగము బిడ్డలవలె ఉండాలనే దానితోను, రెండవ భాగము యితరులతో మసలుకునే విధానంపైనను దృష్టి కేంద్రీకరింపబడియుంది. మొదటి అంశం గత పాఠంలో చదివాం; ఇప్పుడు రెండవ దానిని ఆలోచింపబోతాం.

### సహవాసమును గూర్చిన అక్కర (15-20 వచనాలు)

ఇతరుల పట్ల పాపం చేయడాన్ని గూర్చి ప్రభువు యింతకు ముందే మాట్లాడారు (మత్తయి 18:6; మార్కు 9:42). ఆ ప్రశ్నకు మరొకవైపును పరిశీలించదలచారు: ఆయన శ్రోతలు విరుద్ధమైన పాపం చేస్తే మాత్రం ఏమిటి? కీలకమైన వచనం మత్తయి 18:15: "మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము[5] చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు అతనిని గద్దింపుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి."[6]

"నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు" అనే మాటలక్రింద గీత గీయుము, నిన్నెవరైనా గాయపరచినట్టయితే, దాన్ని పెద్దదిగాచేసి ప్రచురించకు, "నీ భర్తకు గాని, భార్యకుగాని, నీ స్నేహితునికిగాని బంధువుకుగాని, పెద్దకుగాని సువార్తికునికి గాని, ఆఖరికి నీ కుక్కకైనా, ఫిర్యాదు చేయక ముందు, నీవు మొదటిగా ఆ వ్యక్తి వద్దకు పొమ్ము" అని Gayle Oler[7] అన్నాడు.

"అది కష్టం" అని నీవు అభ్యంతరం తెలుపవచ్చు. అవును, అది నిజమే, కాని అది అవసరం కూడా. ఈ ఆజ్ఞకు లోబడడం వలన భగ్గుమనే అనేక పరిస్థితులు సద్దణుగుతాయి. దీనికి భిన్నంగా, క్రీస్తు ఆదేశాలను అలక్ష్యం చేసి – విషయాన్ని పరిష్కరించుకొనకుండ నీ విచారాన్ని ప్రతి ఒక్కరితో పంచుకోవడం మొదలెడితే జనులు రెండు వైపుల మొగ్గుతుంటారు. అది తటస్థించినప్పుడు, క్రీస్తు శరీరానికి గొప్ప హాని జరుగుతుంది.

నీకు వ్యతిరేకంగా పాపం చేసిన సహోదరుని యొద్దకు నీవు సరియైన స్వభావంతో వెళ్లగలిగినట్టయితే, (గలతీ. 6:1), ఆ సమస్యను సాధించవచ్చు అన్నివేళల్లా అందులో విజయం సాధించవచ్చు. అలా సంభవించినప్పుడు, తరువాత ఏమి చేయాలో ప్రభువు ఆజ్ఞను పాటించు: "అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము" (మత్తయి

18:16). ఇద్దరు ముగ్గురు సాక్షుల అవసరత పాత, క్రొత్త నిబంధనలలో నొక్కి చెప్పబడింది (ద్వితీయో. 19:15; 2 కొరింథీ. 13:1). గతంలో ఏమి జరిగిందో యితరులు కూడా చూడగలుగునట్లు, సమాధానపరచడానికి[8] అవకాశం కలగడమే కాక, అలా కలిసి కొన్నప్పుడు జరిగిన సంగతులకు వారు సాక్షులు కూడా అయ్యుంటారు.

ఇతరులను తోడుకొని పోయినప్పుడు సయితం, ఆశించిన ఫలితం కలుగక పోతే ఏమి చేయాలి? "అతడు వారి మాటయు విననియెడల, ఆ సంగతిని సంఘమునకు తెలియజెప్పుము; అతడు సంఘపు మాటయు విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము" (మత్తయి 18:17) అని క్రీస్తు ప్రభువు తెలిపారు. "సంఘము" అనే పదాన్ని ప్రభువు యిక్కడ వినియోగించడం గుర్తింపదగినదై యుంది.[9] రెండు అధ్యాయాలకు – ముందు ఆయన తన సంఘాన్ని కట్టుదునని వాగ్దానం చేశారు (మత్తయి 16:18). వ్యక్తులను సహవాసంలో కలుపుకొనడానికి, వేరుచేయడానికి ప్రభువుచే అధికారం పొందిన జనుల సభగా ఆయన యిప్పుడు సంఘాన్ని చిత్రించారు.

"సంఘానికి ఎలా చెప్పాలనే సంగతిని" గూర్చి ప్రభువు ప్రత్యేకించి చూచించలేదు. బహిరంగ ఆరాధనా కూడికలో కంటే, యిలాటి విషయాలు ప్రత్యేకమైన కూడికకు ప్రజలు కూడినప్పుడు తెలియజేయడం యుక్తంగా ఉండవచ్చు. స్థానిక సంఘానికి పెద్దలున్నట్టయితే, ఈలాటి విషయాలు ఎలా చేయాలోవారికి బాగా తెలిసియుంటుంది.[10]

"అతడు సంఘం మాటలు వినని యెడల" అనేది నాకు చాల ఆసక్తిని కలిగిస్తుంది, అంటే, అభ్యంతరం కలుగజేసినవాడు సంఘ తీర్మానాన్ని సయితం నిరాకరించినట్టు కన్పిస్తాడు (1 కొరింథీ. 5:12బి చూడు). "సంఘ" మంటే క్రీస్తు రక్తముచేత రక్షింపబడినవారనే ప్రత్యేకమైన అర్థం నేను తీసికోగోరతాను. అప్పుడు "ప్రేమతో తనయొద్దకు వచ్చిన తన సహోదరులు సహోదరీల మాట కూడా అతడు వినడానికి నిరాకరించినట్టయితే ..." అని నేను ఈ వాక్యాన్ని వ్యాఖ్యానించుతాను. ఒక సహోదరుడు పాపం చేసినప్పుడు, ప్రభువునొద్దకు తిరిగి రమ్మని కన్నీటితో తన్ను వేడుకొని స్థానిక సంఘంలోని ప్రతి సభ్యుడు వచ్చినట్టయితే ఎలాగుంటుంది? అది ఏలాటి ప్రభావాన్ని కనుపరచుతుంది? ప్రేమ విన్నపాల ప్రవాహాన్ని ప్రతిఘటించడానికి పాపంచే సంపూర్ణంగా కఠినమైన హృదయం ఆ వ్యక్తి కలిగియుండాలి.

ఆలాటిది కూడా పాపిని తిరిగి తోడుకొనిరాలేక పోతే, ఎలాగుంటుంది? అలాటప్పుడు సంఘము తన సహవాసాన్ని ఉపసంహరించుకోవలసి వస్తుందని ప్రభువు యిలా చెప్పారు: "అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము" (మత్తయ 18:17).[11] "అన్యునిగాను సుంకరిగాను అనేది పరాయివానిగా, క్రైస్తవుడు కానట్టుగా అనడానికి అలంకార రూపం." దీని వెనుకనున్న ప్రాథమిక ఉద్దేశం చక్కదిద్దడం; అది అతని నిజ ఆలోచనలోనికి తెచ్చి, ప్రభువులోనికి పునరుద్ధరించడం (2 థెస్స. 3:14, 15 చూడు). సరియైన విధానంలో జరిగే క్రమశిక్షణ ద్వేషస్వభావముతో, అయిష్టతతో జరిగించే కార్యం కాదు; కాని ప్రేమతోను అక్కరతోను జరిగించునదైయుంది (హెబ్రీ. 12:6 చూడు).

బిడ్డను క్రమ శిక్షణలో పెట్టడం ఎన్నడూ సంతోషంగా ఉండదు, మరియు క్రీస్తునందు సహోదరునే గాని సహోదరినేగాని క్రమ పరచడం ఆనందదాయకమైన సందర్భమై

యుండదు. ప్రభువైన యేసుకు ఈ సంగతులన్నియు తెలుసు; గనుకనే, తన శ్రోతలను ప్రోత్సహించడానికి గాను, ఒక స్థానిక సంఘము తన ఆదేశాలన్నిటిని జరిగించినట్టయితే, దేవుడు వారితోకూడ ఉంటారని ఆయన అభయమిచ్చారు (మత్తయి 18:18–20).[12] 20వ వచనం ఎరుకైన వచనమే: "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను." ఆదరణతో కూడిన ఈ వాగ్దానాన్ని మనం సాధారణంగా వర్తింప జేసికోవచ్చు, సందర్భాన్ని జ్ఞాపకముంచుకో. సంఘ క్రమశిక్షణను జరిగించడానికి యిద్దరు ముగ్గురు కూడి రావడం.

మత్తయి 18:15–20తో సంఘము బహుగా పరిచయం కలిగియుండాలి. పాపములో దిగిపోయియున్న సహోదరుని లేక సహోదరిని క్రమశిక్ష చేయడానికి మనం వెనుకాడుతూ ఉంటాం. ఏదియెలాగున్నా, మన పాఠంలోని ఈ భాగాన్ని దీనితో ముగించుదాం. ఈ చర్చ యొక్క ముఖ్యాంశమును ఆలోచించు: "మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసినయెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాటవినిన యెడల నీ సహోదరుని సంపాదించు కొంటివి." మనం చేయవలసినదానిని యిది జరిగిస్తుంది – అనేక సమస్యలు తీరి పోతాయి, సంఘ క్రమశిక్షణ అరుదుగా అవసరమౌతుంది.

**క్షమాపణను గూర్చిన అక్కర (21–35 వచనాలు)**

పాపం చేసిన సహోదరుని యొద్దకు నీవు వెళ్లాలనే క్రీస్తు ఉపదేశం – ఎంత తరచుగా ఒక సహోదరుని క్షమించాలనే పేతురు ప్రశ్నకు దారితీసింది. "ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమించవలెను? ఏడు మారులమట్టుకా?" అని పేతురు ఆయననడిగాడు (21 వ.).[13] తాను ఉదారంగా ఉంటున్నాడనే భావనతో అతడు అడిగియుండవచ్చు. రబ్బీలు మూడు సార్లు మట్టుకేనని అంటారు. "ఏడు మారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని" ప్రభువు అతనితో చెప్పిన బదులుకు అతడు ఆశ్చర్యపోయి ఉంటాడంటే, సందేహపడనక్కరలేదు (22 వ.) అంటే, క్షమాపణకు హద్దులుండవని చెప్పవచ్చు.[14]

ఆ సందర్భంలో, కనికరము లేని సేవకుని గూర్చిన ఉపమానాన్ని ప్రభువు తెలిపారు. ఎంతో ఎక్కువైన రుణానికి క్షమాపణ పొందిన ఆ సేవకుడు, తనకు అచ్చియున్న కొద్ది రుణాన్ని క్షమించలేక పోతాడు (23–35 వచనాలు). ఎంతో ఎక్కువైన మన పాపాన్ని దేవుడు క్షమించియుండగా, యితరులను మనం క్షమించ సిద్ధపడినవారమై యుండాలనేది దాని వర్తింపు.

మన సహోదరులతోనే గాని, ఆ మాటకు వస్తే – మరి ఎవరితోనేగాని, మరి ఎవరిలోనే గాని మన సంబంధం విషయంలో మత్తయి 18:15–35 వరకు ఉన్న ప్రభువుయొక్క ఉపదేశం మనకు ఎంతైనా అవసరమైయుంది. మనం అనుసరించవలసిన రెండు సూత్రాలను ఆయన చెప్పారు: (1) ఒక సహోదరునికి విరోధంగా నీకు ఏమైనా ఉంటే, ఆ విషయమై ప్రతివానికి ఫిర్యాదు చేసికొనే దానికంటె, మొదట నీవు అతని యొద్దకు పొమ్ము; (2) పగపెట్టుకొనకుండా క్షమించడానికి సిద్ధంగా ఉండు.

# గమ్యానికి కట్టుబడియుండుట

## (మత్తయి 19:1; లూకా 9:51-62; యోహాను 7:1-10)

మత్తయి 19:1 యిలా అంటుంది: "యేసు ఈ మాటలు చెప్పి [యిప్పుడే మనం చదివిన మాటలు] చాలించిన తరువాత గలిలయనుండి యోర్దాను అద్దరినున్న యూదయ ప్రాంతములకు వచ్చెను." ఇప్పుడు దృశ్యం దక్షణానికి తరలించబడింది.

నీకు దీర్ఘకాలపు జ్ఞాపకం ఉంటే, బాప్తిస్మమిచ్చు యోహాను చెరసాలలో వేయబడడంతో,[15] యేసు యొక్క తొలి యూదయలోని పరిచర్య ముగించబడింది. "యూదులు ఆయనను చంప వెదకినందున యేసు యూదయలో సంచరింపనొల్లక గలిలయలో సంచరించుచుండెను" అని యోహాను వ్రాశాడు (యోహాను 7:1).[16] ఇప్పుడు, ఎలాగైనా, గతంలో ఆయన జరిగించిన యూదయ పరిచర్యకు – తిరిగి వచ్చారు – యూదయలో సాధారణంగాను, యెరూషలేములో ప్రత్యేకంగాను ఈ దృశ్యం చూపబడింది.

### పరిహసించినప్పటికి వెనుదీయకుండెను

### (యోహాను 7:2–10)

పర్ణశాలల పండుగ కొరకు ఆయన యెరూషలేమునకు వచ్చుటతో ఆయన పరిచర్యలోని ఈ నూతన అధ్యాయము ఆరంభమయ్యింది.[17] యూదుల ప్రధానమైన పండుగలలో పర్ణశాలల పండుగ ఒకటి (లేవీ. 23:39–43; ద్వితీయో. 15:12–15).[18] ఇది సెప్టెంబరు చివరిలో గాని అక్టోబరు ఆరంభంలో గాని వస్తుంది.[19]

ఆ పండుగ సమీపించుచుండగా, తాను గలిలయలో చేసిన అద్భుతముల వంటివి యూదయలోని తన శిష్యులు కూడా చూచునట్టు యూదయకు వెళ్లుమని ప్రభువు యొక్క సహోదరులు ఆయనను అడిగారు[20] (3, 4 వచనాలు). 5వ వచనం ప్రకారం ఆయన సోదరులు ఆయనను అంగీకరించలేదు.[21] అందువలన, వారి పలుకులు వ్యంగ్యంతో నిండి ఉండవచ్చు. "ఎక్కువగా కోరబడిన లిష్టులో" వారి పేర్లు లేవు గనుక యెరూషలేముకు వెళ్లినా వారికి ఏ సమస్యాలేదని, తాను వెళ్లడం మాత్రం అపాయకరమయిందని యేసు తన సహోదరులతో అన్నారు (6–8 వచనాలు). ఈలాగున, యెరూషలేమునకు వెళ్లే జనుల గుంపులో, ఆయనయు, ఆయన శిష్యులును వెళ్లలేదు (9 వ.). తరువాత, పండుగకు వారు నెమ్మదిగా వెళ్లారు (10 వ.).

కడకు యేసు పండుగకు వెళ్లినప్పుడు, 8వ వచనంలోని ఆయన మాటలు వింతగా ఉన్నాయి: "నా సమయమింకను పరిపూర్ణము కాలేదు గనుక నేను ఈ పండుగకు ఇంకను వెళ్లనని వారితో చెప్పెను." ఆయన వెళ్లగోరలేదు కాని, తరువాత ఆయన తన మనస్సు మార్చుకొని వెళ్లినట్టు కొందరు వ్యాఖ్యాన కర్తలు అన్నారు. అయితే క్రీస్తు యొక్క శీలానికి అట్టి మాటలు తగినవిగా ఉండవు[22] (లూకా 9:51).

ప్రభువు చెప్పినదానిలోను, చేసినదానిలోను ఉన్నట్టు భావించిన వ్యత్యాసాన్ని విశదపరచడానికి పలువిధములైన వివరణలు ఇచ్చారు. తన సహోదరులు సూచించిన విధంగా ఆయన పోనుద్దేశించలేదని ప్రభువు భావమైయున్నదని కొందరు ఆలోచన

చెప్పారు అంటే, కేవలం ఒక అద్భుతాలు చేసే పని వానిగా ఆయన పోదలచుకోలేదని.[23] ఈ పండుగకు నేను ఈ సమయంలో పోనని అయన అన్నట్టు కొందరు వారి దృష్టిని కేంద్రీకరించారు.[24] అంటే, తక్కిన యాత్రికులతో ఒక సమూహంగా పోనని – తరువాత వెళ్లుదునని ఆయన అన్నట్టు భావించారు. అయితే బహు సాధారణమైన వివరణ ఏమంటే – "ఇంకను" అనే దాన్ని గుర్తించాలి. "ఇంకను" అనే పదం రెండు మార్లు ఉపయోగించబడింది. "మీరు పండుగకు వెళ్లుడి; నా సమయమింకను పరిపూర్ణము కాలేదు గనుక నేను ఈ పండుగకు ఇంకను వెళ్లనని వారితో చెప్పెను."[25] "యేసు అబద్ధ మాడడమో, తప్పించుకొనడమో చేయలేదు, కాని, వివేకముతో కూడిన భద్రతను ఆయన ఉపయోగించాడని" Warren Wiersbe వ్రాశాడు.[26]

## తిరస్కరించినప్పటికి వెనుదీయకుండెను (లూకా 9:51-56)

ప్రభువైన యేసు యెరూషలేము ప్రయాణాన్ని గూర్చి లూకా తెలుపుతున్నాడు. ప్రభువు ఆలస్యం చేసినందున, ఆయన ఈ ప్రయాణంలో సహజమైన మార్గాన్ని ఎన్నుకోలేదు. యోర్దాను నది తూర్పు ఒడ్డున కాకుండ, ఆయన దగ్గర మార్గంలో సమరయగుండా ప్రయాణం సాగించారు.[27]

గలిలయకు వెళ్లుతున్న సమయంలో ప్రభువు నంగీకరించిన సమరయ్యులు (యోహాను 4:40), "ఆయన యెరూషలేమునకు వెళ్ల నభిముఖుడైనందున వారాయనను చేర్చుకొనలేదు" (లూకా 9:53). యెరూషలేము దేవాలయపు ఆరాధనకు వెళ్లడం గెరీజీము కొండ మీదనున్న సమరయ్యుల దేవాలయాన్ని అలక్ష్యం చేసినట్టుగా వారు భావించి యుండవచ్చు (యోహాను 4:20 చూడు).

"ఉరిమెడి వారైన" (మార్కు 3:17) యాకోబు, యోహానులు – "ఆకాశమునుండి అగ్ని దిగి" వారిని దహించేలా ఆయన అనుమతిని కోరారు (లూకా 9:55). అంటే, ఏలీయా తనకు శత్రువులైన వారికి చేసినట్టు (2 రాజులు 1:10, 12).[28] ఆయన తన శత్రువులను నాశనం చేయడాన్ని బోధించలేదు; కాని వారిని ప్రేమించి, వారికొరకు ప్రార్థించాలని బోధించారు (మత్తయి 5:44, 45).[29] ఒక పట్టణం వారిని నిరాకరించితే మరొక పట్టణానికి వెళ్లమని ఆయన గతంలో వారికి బోధించారు (మత్తయి 10:23). ఆయన చేసినది కూడా అదే పని (లూకా 9:56).

## వెనుకాడినప్పటికి వెనుదీయకుండుట (లూకా 9:57-62)[30]

యెరూషలేము మార్గములో, సమర్పణలేని కొందరు శిష్యులను ప్రభువు కలుసుకున్నారు. ఆయన మరణము ఆసన్నమైనదని యెరిగిన ప్రభువు, తప్పు ఉద్దేశాలతో తన్ను వెంబడించడం ఆయన యిష్టపడకున్నారు. కష్టం ఎదుట కన్పిస్తుంది; ఉద్దేశపు ఏకాగ్రతయు సంపూర్ణమైన సమర్పణగలవారు మాత్రమే తమ విశ్వాసాన్ని గట్టిగా పట్టుకొనగలరు. తీర్మానం చేయబడిందంటే, వెనుకకు తిరుగని వారైయుండాలి.[31]

## హోదాతో వాగ్వాదము (యోహాను 7:11-8:11)

యేసు పర్ణశాలల పండుగకు వెళ్లిన సంఘటనను గూర్చి యోహాను దాఖలు చేశాడు. కథను అర్థం చేసికొనడానికి గాను, మూడు రకాల గుంపులు ప్రస్తావించబడ్డాయని నీవు తెలిసికోవాలి. 1."యూదులు" అనే పదంతో యెరూషలేములోని మత సంబంధమైన అధికారులు గుర్తించబడ్డారు (యోహాను 7:13, 15, 35).[32] ఈ గుంపులోని నాయకులు "ప్రధాన యాజకులును పరిసయ్యులు"నని సూచింపబడ్డారు (7:32; 45, 47, 48 వచనాలు చూడు). ఇది వారి మహాసభను సూచించే విధానం.[33] 2. యెరూషలేము నివాసులునైన యూదులు అక్కడున్నారు (7:25). 3. "జనసమూహము" అనేది, పండుగకై యెరూషలేము చేరుకున్న (7:12, 20, 31, 32, 43) జనుల కూటమి (7:40). కొన్ని సార్లు ఈ సంఖ్యలో మొదటి రెండు గుంపులవారి ప్రతినిధులుంటారు. అయితే వారిలో ఎక్కువ మంది యాత్రికులై యుండే అవకాశముంది.

### పండుగ ఆరంభం : క్రీస్తు శీలాన్ని గూర్చి వాగ్వాదం (7:11-13)

పండుగ ఆరంభమైనప్పుడు, యేసు ప్రధానమైన చర్చనీయాంశం.[34] ఆయన యెరూషలేమునకు వచ్చి వెళ్లి నెలలు గతించి పోయాయి.[35] అయితే ఆయన తిరిగి ఈ పండుగకు వస్తాడా? రాడా? అనే ఊహలు రేగాయి (11 వ.). పండుగకు వచ్చినవారి మధ్య సణుగుడు బయలుదేరింది "కొందరాయన మంచివాడనిరి; మరుకొందరు - కాదు, ఆయన జనులను మోసపుచ్చు వాడనిరి." (7:12 బి - సి). అలా మాట్లాడేవారు గ్రహించలేనంత ఎక్కువగా ఆయన అంగీకరింపబడ్డారు. ఆయన దైవత్వాన్ని నేడు అనేకులు అంగీకరింపక పోయినా, ఆయనను మంచివాడని మాత్రం అంటారు. ఆయన చెప్పుకున్నట్టు క్రీస్తు దేవుని కుమారుడై ఉండని యెడల - ఆయన మంచివాడు కానేరడు, - ఎందుకంటే, అబద్ధికులు మంచివారు కారు. యేసు దేవుని కుమారుడని ఒప్పుకొననివారు, ఆయన మంచివాడనే ముఖస్తుతి చేయపనిలేదు.

### పండుగ మధ్యలో: యేసు యోగ్యతలపై వివాదం (7:14-36)

పండుగ మధ్యలో యేసు తటాలున ప్రత్యక్షమయ్యారు (14ఎ వ.) - ఆ పండుగ ఉత్సవంలో అది నాల్గవ దినమై యుండవచ్చు.[36] "యేసు దేవాలయమునకు వెళ్లి బోధించుచుండెను"[37] (14బి వ.). బాలుడుగా నేర్చుకొనడానికి ఆయన దేవాలయానికి వెళ్లారు (లూకా 2:46). ఆయన పరిచర్య ఆరంభంలో ఆయన దేవాలయాన్ని శుద్ధీకరించారు (యోహాను 2:13-17). ఇప్పుడాయన అక్కడికి బోధించ వెళ్లారు. మత సంబంధమైన అధికారులకు దేవాలయము బలమైన దుర్గమైయుంటుందని - మరచిపోకూడదు. తన్ను చంపనైయున్న వారిని ఎదుర్కొనుటకు యేసు వెనుకాడలేదు. ఆయన సింహాల గుహలోనికి వెళ్లి, సింహాలను గడ్డం పట్టుకొని లాగారు!

ప్రభువు మాటలు వినడానికి నాయకులలో అనేకులకు యిదే మొదటి అవకాశమై యుంది. మరియు, ఆయన బోధ వారిని ఆశ్చర్యపరచింది[38] ఎన్నడు "- చదువు కొనని

ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి" (యోహాను 7:15). "ఎన్నడు చదువుకొనని" అంటే, రబ్బీగా తర్ఫీతు పొందని వాడని వారి భావం. "విశ్వవిద్యాలయం నుండి ఆయనకు ఒక డిగ్రీ కూడ లేదు" అనేది నేటి భాష. మనుష్యులచేత లైసెన్సు పొందడమో, యోగ్యతా ప్రతం పొందడమో తనకు అవసరం లేదని ప్రభువు ప్రత్యుత్తరమిచ్చాడు (16, 18, 28, 29). దేవుడు తనకు ఏమి బోధించారో ఆయన దానినే పలుకుతున్నారు (16 వ.).

"ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నాయంతట నేనే చేయుచున్నానో, వాడు తెలిసి కొనును" అని ఆయన అన్నారు (17 వ.). దేనిని అర్థంచేసికొనడానికైనా సరియైన దృక్పథం[39] ఉండాలి; అందులో దేవుని వాక్యాన్ని గ్రహించడానికి అది మరీ ముఖ్యం. క్రీస్తు బోధ మతనాయకులకు అంతుపట్టనట్టుంది, ఎందుకంటే, వారు దేవుని చిత్తం జరిగిస్తున్నట్టు చెప్పుకున్నా, నిజానికి వారు దానిని జరిగింపకయే ఉన్నారు.

అధికారులు దేవునికి లోబడడం లేదని రుజువు చేయడానికి, ఆరవ ఆజ్ఞ అతిక్రమించడానికి వారు ఎలాగు పూనుకున్నారో ప్రభువు చూచించారు (నిర్గమ. 20:13). "మోషే మీకు ధర్మశాస్త్రము ఇయ్యలేదా? అయినను మీలో ఎవడును ఆ ధర్మశాస్త్రము గైకొనడు; మీరెందుకు నన్ను చంప వెదకుచున్నారు?" అని ఆయన వారినడిగారు (యోహాను 7:19). ఆయన వారి పన్నాగములనెరుగు (యోహాను 5:18; 7:1), ఆ సంగతి తనకు తెలుసునని ఆయన వారికి తెలుపగోరారు.

బయటినుండి వచ్చిన మూక, పరిస్థితిని ఎరుగక, "నీవు దయ్యము పట్టిన వాడవు, ఎవడు నిన్ను చంపజూచుచున్నారు?" అని అడిగారు (20 వ.). ఆయన దయ్యము పట్టిన వాడైయున్నట్టు యింతకు మునుపు కూడా నేరారోపణ నెదుర్కున్నారు (మత్తయి 9:32–34; 10:25; 12:24), అయితే యిక్కడ "నీకు పిచ్చిపట్టింది" అనే భావంతో ఆ మాటలు వినియోగింపబడ్డాయి (యోహాను 10:20).

యేసు మరణం కొరకు గురిచూడబడినట్టు గతపు యెరూషలేము పర్యాటనలోనే సూచింపబడింది: "...యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి" (యోహాను 5:18). ఆ సందర్భంలో యేసు సబ్బాతు దినాన ఒకనిని స్వస్థపరచారు (యోహాను 5:1–9). తాను చేసింది సరియైనదని ఆయన నిరూపింప జూచారు. సబ్బాతు దినాన స్వస్థపరచడానికి ఆయన యిక్కడ ఎక్కువైన రుజువును చూపారు. సబ్బాతు దినాన సున్నతి చేయడం సరియైనదని ప్రతిఒక్కరు నమ్మినట్టు ఆయన గుర్తు చేశారు (7:22, 23ఎ).[40] ఇంతకు ఆయన పాయింటేమంటే – "సబ్బాతు దినాన దేహంలోని ఒక భాగాన్ని పరిశుద్ధపరచడం సరియైనప్పుడు, నేను దేహమంతటిని శుద్ధిచేసినందుకు మీకు నాపై కోపమేల?" అనేదే (23బి).

ప్రభువు యింకను బోధించుచుండగా, (హత్యాయత్నాన్ని గూర్చి యెరిగిన యెరూషలేము నివాసులు) ఆయన దేవాలయములో అంత బహిరంగముగా బోధిస్తున్నందుకు ఆశ్చర్యపడ్డారు (25, 26 వచనాలు). అయినా, ఆయన క్రీస్తు అయ్యుండడని వారు భావించారు: "...ఈయన ఎక్కడివాడో యెరుగుదుము; క్రీస్తు

వచ్చునప్పుడు ఆయన యెక్కడివాడో యెవడును ఎరుగడని చెప్పుకొనిరి" (27 వ.). మెస్సీయ బేత్లెహేములో పుడతాడని యూదుల్లో ఎక్కువ మందికి తెలుసు (యోహాను 7:42; మత్తయ 2:5, 6). మలాకీ 3:1; యెషయా 53:8 వంటి లేఖనాలను చూచి కొందరు మెస్సీయ పుట్టుక మర్మముతో కూడియుంటుందని కొందరు నమ్మారు.

చర్చ జరుగుచుండగా, అందులో పాల్గొన్నవారు అజ్ఞానమును బయటపెట్టారు. ఎందుకంటే, యేసు యొక్క జన్మ స్థలమేదో వారికి తెలియలేదు (యోహాను 7:41 చూడు). క్రీస్తు యింతకు ఏమని బదులిచ్చారంటే – భూసంబంధమైన ఆయన పుట్టు పూర్వోత్రాలు వారు ఎరిగినా ఎరుగకపోయినా,[41] ఆయన నిజంగా పరలోకంనుండి వచ్చిన సంగతి వారు ఎరుగలేదు అని (28, 29 వచనాలు).

జన సమూహాన్ని ఆయన ఎంతగా ఆకట్టుకున్నారంటే – వారిలో కొందరు ఆయన నామమందు విశ్వాసముంచారు (31 వ.). వారి విశ్వాసం బహు సున్నితమైన విశ్వాసము. అయితే ప్రధానయాజకులును, పరిసయ్యులును, ఆయనను బంధించి తెచ్చునట్టు దేవాలయపు బంట్రోతులను ఆయన యొద్దకు పంపునంతగా/అది (వారి విశ్వాసం), చేసింది (32 వ.). చంచలించకుండా క్రీస్తు తన ప్రసంగాన్ని కొనసాగించారు: "యేసు – ఇంక కొంతకాలము నేను మీతోకూడ నుందును; తరువాత నన్ను పంపినవానియొద్దకు వెళ్లుదును; మీరు నన్ను వెదకుదురు గాని నన్ను కనుగొనరు; నేనెక్కడ ఉందునో అక్కడికి మీరు రాలేరనెను" (33, 34 వచనాలు). మనము సిలువకు ఈ వైపున నిలిచియున్నాము గనుక ఆయన మాటలను మనం అర్థం చేసికోగలం. "ఇంక కొంతకాలము నేను మీతోకూడ నుందును." ఆయన మరణానికి యింకా ఆరు నెలలే మిగిలియున్నాయి. "తరువాత నన్ను పంపినవానియొద్దకు వెళ్లుదును": ఆయన దేవుని యొద్దకు ఆరోహణము కాబోతున్నారు. "మీరు నన్ను వెదకుదురుగాని నన్ను కనుగొనరు; నేనెక్కడ ఉందునో అక్కడికి మీరు రాలేరు." పోగొట్టుకున్న అవకాశాన్ని గూర్చి ఈ మాటలు సూచిస్తున్నాయి (హోషేయ 5:6 చూడు). అవిశ్వాసం వలన కలిగే విపత్తు. మరుదినాన, యేసు యిలా అంటారు: "నేను వెళ్లిపోవుచున్నాను; మీరు నన్ను వెదకుదురు గాని మీ పాపములోనే యుండి చనిపోవుదురు; నేను వెళ్లుచోటికి మీరు రాలేరు ... నేను ఆయనని మీరు విశ్వసించనియెడల మీరు పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను" (యోహాను 8:21, 24).

ప్రభువైన యేసు ఏమన్నారో మనకు అర్థమౌతుంది, కాని యూదా మత నాయకులు కలవరపరచబడ్డారు. ఆయన పాలస్తీను విడిచి యూదేతరుల యొద్దకు వెళ్లునా ఏమి? అని వారు ఆశ్చర్యపడ్డారు (7:35, 36).[42]

### పండుగ అంతం: యేసు చెప్పుకున్న వాటి విషయమై వివాదం (యోహాను 7:37–52)

తరువాత దాఖలు చేయబడిన సంఘటన : "ఆ పండుగలో మహాదినమైన అంత్య దినమున" (37ఎ వ.). ఆ దినము యొక్క ప్రధాన కార్యక్రమం – సిలోయమను కోనేటిలో బంగారు పాత్రతో నీళ్లుముంచి, బలిపీఠముక్రింద ఆ నీటిని మహాఘనమైన

ఉత్సవంతో పోయడం, వారి పితరులకు దేవుడు అరణ్యములో నీళ్లను ప్రసాదించిన దినాలను సూచించుతూ, ఈ ఉత్సవం వెనుకకు చూస్తూ (నిర్గమ. 17:5, 6; సంఖ్యా. 20:7–11), మెస్సీయ వచ్చునప్పుడు దేవుని ఆత్మ కుమ్మరింపబడునన్న ముందు చూపుతో ఈ కార్యకలాపం చేయబడుతుంది (యోవేలు 2:28; అపొ. 2:16, 17).

ఆ దినమున యేసు నిలిచి – ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని "కడుపులోనుండి[43] జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను" (యోహాను 7:37బి–38). బంగారు పాత్ర యిప్పుడు ఖాళీయై పోయింది. అయితే ఎన్నడూ ఆగని జీవజలాన్ని గూర్చి ఆయన తన శ్రోతలకు వాగ్దానం చేశారు.

క్రీస్తు పలుకులకు దైవ ప్రేరేపితమైన వ్యాఖ్యానాన్ని యోహాను యిలా యిచ్చాడు: "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు **ఆత్మను** గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహించబడలేదు" (39 వ.).[44] క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తు దినాన వచ్చే పరిశుద్ధాత్మను ఈ వాక్య భాగం సూచిస్తుంది (అపొ. 1:8; 2:1–4, 15, 17, 38). బండలోనుండి వచ్చిన నీరు భౌతికమైన తృష్ణను ఎలా తీర్చిందో, ప్రభువునందు విశ్వసించిన వారి ఆత్మ సంబంధమైన కోర్కెలను అలాగే దేవుని **ఆత్మ** తీర్చుతాడు.

యేసు మాటలు విన్న వారు తమ జవాబు విషయంలో విడిపోయారు (యోహాను 7:43). ఆయన మోషేవంటి ప్రవక్తయని కొందరనుకున్నారు. (40 వ.; ద్వితీయో. 18:15 చూడు). ఆయన మెస్సీయయైయుండాలని కొందరు తలంచారు (యోహాను 7:41ఎ). ఆయన దావీదు పట్టణమైనా బేత్లెహేమునుండి కాక, గలిలయనుండి వచ్చెనని వారు తలంచినందున కొందరు ఆయన మెస్సీయ కాదని చెప్పుకొన్నారు (41బి, 42; 2 సమూ. 7:12–16; మీకా 5:2–4లను చూడు).

క్రీస్తు ఉపదేశం వలన బాధింపబడినవారు, ఆయనను బంధించాలనుకున్నారు (యోహాను 7:32). వట్టి చేతులతో వారు తమ పై అధికారుల యొద్దకు వచ్చినప్పుడు, వారు ఆయనను ఎందుకు పట్టుకొని రాలేదో వారు వీరిని అడిగారు. అందుకు ఆ బంట్రౌతులు – "ఆ మనుష్యుడు మాటలాడినట్టు ఎవడును ఎన్నడును మాటలాడ లేద నిరి." (46 వ.).

పరిసయ్యులు కోపంతో మండి పడ్డారు (47 వ.). యేసు మెస్సీయా అయ్యుండడానికి వీలు లేదని వారన్నారు : 1. ఎందుకంటే వారు ఆయనయందు విశ్వాసముంచలేదు (48 వ.). 2. ఎందుకంటే, ఆయనయందు విశ్వాసముంచిన వారు విషయం ఎరుగనివారని వారి భావం[45] (49 వ.), 3. మరియు – ఏ ప్రవక్తయు ఎన్నడును గలిలయనుండి రాలేదని వారు వాదించారు (52 వ.).[46] రాత్రి వేళ యేసునొద్దకు వచ్చిన నీకొదేము వారిలో ఒక సభ్యుడు (యోహాను 3:1, 2). న్యాయ సమ్మతమైన విచారణ జరపకుండ ఒకనికి తీర్పు తీర్చడం తప్పని ఆ నీకొదేము అన్నాడు ( యోహాను 7:50, 51; ద్వితీయో. 1:16, 17; 19:15–21).[47] అయితే నీకొదేము మాటలను వారు త్రిప్పి అతని మీదనే విసరివేశారు (యోహాను 7:52).

వారు ప్రభువును పట్టుకొనలేక పోయారని లేఖనం అంటుంది (30ఎ, 44 వచనాలు) "వారాయనను పట్టుకొన యత్నముచేసిరి గాని ఆయన గడియ యింకను రాలేదు గనుక ఎవడును ఆయనను పట్టుకొనలేదు" (30బి వ.; 8:20 కూడా చూడు). ఆయన మరణ గడియ సమీపించియుంది - ఆరు మాసముల దూరంలో మాత్రమే ఉంది - కాని ఇప్పుడే కాదు.[48]

**పండుగ అనంతరం : యేసు అక్కరపై తర్కం (యోహాను 7:53-8:11)**

యోహాను 7:53-8:11 బహు విశేషమైనది. ప్రాచీన ప్రతులలో ఈ భాగం కన్పించక పోయినా, క్రొతనిబంధన తర్జుమాలలో అనేకాల్లో యిది ఉంది. కొన్నింటిలో, లేఖనంలో భాగంగా భావించబడింది (KJV; NKJV); మిగిలినవాటెలోని ఎక్కువగా, లేఖనంలో యిది చేర్చబడింది, అయినా ఒక విధంగా ప్రత్యేకంగా ఉంచబడింది అని భావించబడింది (NASB; NIV; RSV). యోహాను అసలైన చేతి ప్రతిలో యిది భాగం కాకపోయినా, ఈ సంఘటన మాత్రం నిజంగా జరిగిందేనని పండితులు ఏకీభవిస్తారు.

పండుగ అయిపోయిన తరువాత, ఎక్కువ మంది యిండ్లకు వెళ్లిపోయారు (యోహాను 7:53), అయితే యేసు ఆ ప్రాంతంలో యింకను ఉండిపోయారు. రాత్రి ఆయన ఒలీవల కొండమీద కాలం గడుపుతారు (8:1).[49] సిద్ధపాట్లు చేయడానికి ముందుగా పంపిన తన శిష్యులు ఒక పర్ణశాల కట్టి యుండవచ్చు (లూకా 9:52). మరునాటి ఉదయాన, ఆయన తిరిగి దేవాలయంలో బోధిస్తూ ఉన్నారు (యోహాను 8:2, 20). ఆయన శ్రోతలు యెరూషలేములో నివసించేవారు, మరియు యింకను వెళ్లాక నిలిచియున్న ప్రయాణికులునై యుండవచ్చు.

వ్యభిచారము చేయుచుండగా పట్టబడిన యొక స్త్రీని తోడుకొని వచ్చిన ఆయన శత్రువులచే ఆయన ఆటంకపరచబడ్డారు (8:3, 4). "అట్టివారిని రాళ్లు రువ్వి చంపవలెనని ధర్మశాస్త్రములో మోషే మనకాజ్ఞాపించెను గదా; అయినను నీవేమి చెప్పుచున్నావని ఆయన నడిగిరి" (8:5). ఈ వేషధారులకు ధర్మశాస్త్రమీద ఏ అక్కర ఉండి కాదు. అలాటి అక్కరే వారికి ఉండి యున్నట్టయితే, ఆ అపరాధంలో చిక్కుబడియున్న పురుషునికూడా వారు తోడుకొని వచ్చియుండేవారే. ఆ స్త్రీయు, ఆ పురుషుడును రాళ్లతో కొట్టి చంపబడాలని ధర్మశాస్త్రం చెప్పింది (లేవీ. 20:10; ద్వితీయో. 22:22). వారు న్యాయం విషయంగాని, దేవునికి లోబడడం విషయంగాని అక్కరగల వారు కారు; కేవలం ప్రభువును ఎలాగైనా చిక్కించుకోవాలని మాత్రమే వారు అక్కర గలవారైయున్నారు (యోహాను 8:6ఎ).

"-మీలో పాపములేని వాడు మొట్టమొదట ఆమె మీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి మరల వంగి దేవాలయపు రాతి నేలను కమ్మియున్న దుమ్ములో[50] తన వ్రేలితో ఏమో వ్రాయసాగారు" (8:7, 8). ఆయన తల ఎత్తి చూచినప్పుడు, ఆమెపై నిందమోపినవారందరు వెడలిపోయారు (8:9, 10).[51]

"-అమ్మా, వారెక్కడ ఉన్నారు? ఎవరును నీకు శిక్ష విధింపలేదా?" అని ప్రభువు ఆమెను అడిగారు, అప్పుడామె "లేదు, ప్రభువా" అని బదులిచ్చింది (8:10, 11ఎ.).

"అందుకు యేసు – నేను నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను" (8:11బి). పాపులను మత నాయకులు అగౌరవంగా చూచేవారు. ధర్మశాస్త్రం పాపులకు మరణ దండన విధించింది. ప్రభువు పాపులను సగౌరవంగా చూచారు. ఆయన ఆమె పాపమును అంగీకరింపలేదు. ("పాపము చేయకుమని" ఆయన ఆమెకు ఆదేశించారు). అయితే పాపికి ఆయన కనికరము చూపి, రెండవ తరుణాన్ని ఆయన ఆమెకు అనుగ్రహించారు. మనకందరికి కనికరం, రెండవ తరుణం కావాలి. మనకు వద్దా?

## ముగింపు

జీవితాన్ని మార్పు చేసే సూత్రాలతో ఈ పాఠం నిండింది. వాటిలో నాలిగింటిని రివ్యూ చేద్దాం.

- యేసు దేవుడై యుండకుంటే, ఆయన మంచివాడై యుండడు (యోహాను 7:12). ప్రతి మనిషి యేసు దేవుని కుమారుడని నమ్ముతాడో లేదో నిర్ణయించుకోవాలి.
- పరలోకమందున్న తన తండ్రియొద్దకు యేసు తిరిగి వెళ్లారు. మనమాయన యందు నమ్మిక యుంచకపోతే, ఆయన ఎక్కడున్నారో అక్కడికి మన మెన్నడును వెళ్లలేం (యోహాను 7:33, 34; 8:21, 24).
- మనం యేసునందు విశ్వసించి, ఆయనకు మనము లోబరచుకొన్నట్టయితే, ఆయన మనకు పరిశుద్ధాత్మను అనుగ్రహించి మనజీవితాలను దీవిస్తారు (యోహాను 7:37–39; అపొ. 2:38 చూడు).
- క్రైస్తవులుగా మన జీవితాలు చిక్కులలో పడినా, (పాపంలో చిక్కుకున్నా), మారుమనస్సు ప్రార్థనలతో మనం ఆయన యొద్దకు తిరిగి వస్తేనే (అపొ. 8:22; 1 యోహాను 1:9), ఆయన మనకు మరో తరుణం అనుగ్రహిస్తారు (యోహాను 8:11).

నీ పాపములనుండి రక్షింపబడడానికి బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తునందు నీ విశ్వాసాన్ని యింకను వ్యక్తపరచనట్టయితే (మార్కు 16:15, 16), దాన్ని జరిగించడానికి యిదియే అనుకూల సమయం. పర్ణశాలల పండుగ సమయంలో ప్రభువైన యేసు ప్రసంగించడాన్ని వదులుకొని, రక్షింపబడడానికి గొప్ప తరుణం పోగొట్టుకున్నట్టున్నారు, నీవు నీ దాన్ని పోగొట్టు కొనకు!

## నోట్సు

చదవడానికి నియమించబడిన లేఖన భాగాలు ప్రసంగావకాశాలతో నింపబడి యున్నాయి. (ఏడు మార్లు మట్టుకు) మత్తయి 18:21–35. (డెబ్బది ఏండ్లమారులు –

యజమానుని కలిసికోలో, చూడు). లూకా 9:57–62లో ఒక ప్రసంగం, ("మీరు నా శిష్యులైయుందురు,") ఈ పాఠాన్ని వెంబడించుతూ యోహాను 7:37–39 ("జీవ జలము") తరువాత అందులో చేర్చబడింది. యోహాను 7:53–8:11 పై "నేనును నీకు శిక్ష విధింపను" అనే పాఠం నాకుంది.

ఇతర అవకాశాలను కూడా నీవు చూడవచ్చు. "ఆ మనుష్యుడు మాట్లాడినట్లు ఎవడును ఎన్నడు మాట్లాడలేదు" అనే యోహాను 7:46 మీద అనేకులు ప్రసంగించారు. పాపము, క్రైస్తవ జీవితము, వివాహము, రక్షణ, నరకం అనే విషయాల్లో ఆయన మాట్లాడినట్టు ఎవడు మాట్లాడలేదు.

---

సూచనలు

[1]"క్రీస్తు జీవితం, భాగం 1లో" క్లుప్తమైన చార్టు క్రీస్తు జీవితాన్ని గూర్చి యివ్వబడింది. [2]"ఆరోహణము" అనే దానిలో ఆయన మరణము సమాధి పునరుత్థానాలనేవి కలిసియున్నాయి. యివిలేకుండం ఆరోహణానికి అర్థముండదు. [3]దీనిని ఒక ఉదాహరణతో వివరించు. [4]The Living Bible. [5]"నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసినయెడల" అని KJVలో కూడా ఉంది. "నీయెడల" అనేది కొన్ని చేతి ప్రతులలో లేదు. గనుక నీయెడల తప్పిదం చేస్తేనే అనే భావనకు దిగకుండ, నీ సహోదరుడు ఏ తప్పిదంలోనైనా చిక్కుకుంటే, మనలో ప్రతి ఒక్కరు ప్రేమతో వాని యొద్దకు వెళ్లవలసిన బాధ్యత గలవారమై యుంటాం – ఎందుకంటే, పాపము వాని ఆత్మను పాడుచేయగలదు. [6]నీకు విరోధంగా నీ సహోదరుని కేమైనను ఉన్నదని నీకు జ్ఞాపకం వస్తే నీవే పోవాలని కొండమీద ప్రసంగంలో ప్రభువు అన్నారు (మత్తయి 5:23, 24). నీకు విరోధంగా నీ సోదరుడు తప్పు చేస్తే, నీవు పోవాలని యిక్కడుంది. తగాదాలో ఉన్నవారు యిద్దరు క్రైస్తవులైతే, ఇద్దరు తమ స్థానంలోనుండి లేచి వెళ్లి, సమాధాన పడగోరి మధ్యలో ఎక్కడో కలుసుకొంటారు. వారిలో ఒకడు ఆ పని చేయక పోయినా, మరొకడు మానుకోనవసరం లేదు. నీవు బాధించినవాడవో కాదో, నీవు వెళ్లి సరిచేసుకునే దానికి ప్రయత్నించాలి. [7]Gayle Oler, Eastside Church of Christ in Midwest City, Oklahomaలో ఈ ప్రతిపాదన చేయగా నేను విన్నాను. [8]"వారి మాటయు విననియెడల" అనడంలో – వారి మాట వింటాడని వారు కేవలం తలంచనక్కరలేదు, వినక పోవచ్చు కూడా. [9]సువార్త రచనల్లో "సంఘము" అనే పదం రెండు సార్లు కన్పిస్తుంది. తొలిసారి మత్తయి 16, 18లో. మొదటిది సార్వత్రిక సంఘాన్ని సూచిస్తుంది, రెండవది స్థానిక సంఘాన్ని సూచిస్తుంది. [10]సంఘంలో పెద్దలుంటే ఆత్మ సంబంధమైన విషయాలలో వారే నడిపించాలి.

[11]మత్తయి 18:15–17 సంఘ క్రమాన్ని గూర్చి యితర ప్రశ్నలను కూడా రేపవచ్చు. (1 కొరింథీ. 5; 2 కొరింథీ. 2:4–11 చూడు); 2 థెస్స. 3:6, 14, 15; 1 తిమోతి. 5:20; రోమా 16:17లను కూడా చూడు. [12]సందర్భం సంఘ క్రమశిక్షణకు సంబంధించింది గనుక, స్థానిక సంఘ కార్యములకు సాధారణమైన వర్తింపు చేయవచ్చు. పరలోకపు అధికారాన్ననుసరించి – ఒక స్థానిక సంఘం బంధించినట్టయితే పరలోకం దానిని బంధిస్తుంది. 18:19ని మనం అసందర్భంగా తీసికోకూడదు. ఆయన చిత్తానుసారంగా ఏది అడిగినను ఆయన మనకు దయచేయును (1 యోహాను 5:14). [13]యేసు ప్రసంగం తరువాత పేతురు అడిగిన ఈ ప్రశ్న అతడు తీవ్రమైన విమర్శకు గురియైనట్టు ఈ వాదం తెలుపుతుంది. [14]మత్తయి 18:21–35 వివరమైన పఠనానికి "డెబ్బది ఏడు మార్లు" మీద, "యజమానుని కలిసికో" చూడు. [15]"క్రీస్తు జీవితం, భాగం 1, 2లను" చూడు. [16]తరువాత గలిలయ పరిచర్యను యోహాను సూచిస్తున్నాడు – ఆ పరిచర్య అంతటిని ఆ మాటలతో సూచింపవచ్చు. [17]NASBలో "గుడారాల పండుగ" అని ఉంది కాని నేను "పర్ణశాలల పండుగ" అని ఉపయోగించాను. [18]"క్రీస్తు జీవితం, భాగం 1లో" యూదుల పండుగల చార్టు చూడు. [19]యాకోబు, యోసేపు, సీమోను, యూదా అనేవారు యోసేపు కుమారులు – ప్రభువు దేవుని కుమారుడు, అయినా వారందరు మరియ గర్భం నుండి వచ్చారు. [20]యేసూ, వారునూ ఒకే తల్లిని (మరియను) కలిగియున్నారు, ఒకే తండ్రిని కలిగియుండలేదు (దేవుడు యేసుకు తండ్రి; యోసేపు వారికి తండ్రి కలిగియుండ లేదు). యాకోబు, యోసేపు సీమోను, యూదా అనువారి పేర్లు (మత్తయి 13:55; మార్కు 6:3).

[21]తరువాత వారు ఆయనయందు విశ్వాసముంచారు (అపొ. 1:14; 1 కొరింథీ. 15:7 చూడు) అయితే ఈ సమయానికి వారు విశ్వాసముంచలేదు. [22]యేసు అబద్ధమాడలేదు (యోహాను 7:18 చూడు) ఆయన సత్యమైయున్నవాడు (యోహాను

14:6). [23]పర్ణశాలల పండుగ కాలంలో చేసినట్టు దాఖలు చేయబడ్డ ఒకే అద్భుతం పుట్టుగుడ్డివానిని బాగుచేయడం (యోహాను 9:1–41). [24]పలు గ్రీకు పదాలు “సమయమని” తర్జుమా చేయబడ్డాయి. యోహాను 7:6లోని దాన్ని “సరియైన సమయము” అని తర్జుమా చేయవచ్చు. [25]తెలుగు తర్జుమా “యింకను” అనే పదం ఉపయోగించింది. [26]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 1 (Wheaton, lll.: Victor Books, 1989), 315. [27]క్రీస్తు జీవిత, భాగం 2లో సమరయ గుండ పయనించడానికి కామెంట్లు చూడు. [28]“ఏలీయావలె” అని KJVలో ఉంది కాని శ్రేష్ఠమైన చేతి ప్రతులలో లేదు. [29]“... మనుష్యకుమారుడు మనుష్యుల ఆత్మలను రక్షించుటకేగాని నశింపజేయుటకు రాలేదు” అని కూర్చబడింది. శ్రేష్ఠమైన చేతిప్రతులలో ఈ మాటలు లేవు. [30]మత్తయి 8:19–22తో పోల్చి చూడు.

[31]నాగటి మీద చేయివేసి వెనుకకు తిరుగువాడు ఆయనకు పాత్రుడు కాడు (లూకా 9:62). [32]“యూదులకు భయపడి” ఎవడును బహిరంగంగా మాట్లాడలేదు – యూదులకు భయపడి అంటే అక్కడ ఉన్నవారంతా యూదులే గదా? యూదులంటే – మతనాయకులకు అని యిక్కడ అర్థం కావచ్చు. [33]ప్రధాన యాజకులు ప్రధానంగా సద్దూకయ్యులు. “క్రీస్తు జీవితం, భాగం1లో” సద్దూకయ్యులను గూర్చి చర్చించబడింది. [34]గలిలయలో ఆయన చేసిన అద్భుతాలను గూర్చి వారు వినియుండవచ్చు. [35]గతంలో దాఖలు చేయబడినది యోహాను 5:1లో కోనేటి వద్ద రోగిని బాగుచేయడం. అది $1\frac{1}{2}$ సంవత్సరాల క్రిందట యేసు పస్కా సమయంలో జరిగియుండవచ్చు. [36]ముందుగానే యేసు యెరూషలేమునకు వచ్చియున్నట్టు లేఖనాలు చెప్పలేదు. దేవాలయంలోనికి వెళ్లినప్పుడే ఆయన వచ్చాడని చెప్పడం సరిగా ఉంటుంది. [37]సొలొమోను మంటపానికి ఆయన వెళ్లియుండ వచ్చు (యోహాను 10:23; అపొ. 3:11 చూడు) యోహాను 7:14 మలాకీ 3:1 నెరవేర్పుగా కొందరు తలంచుతారు. [38]ప్రభువు బోధ ప్రజలను ఎల్లప్పుడు ఆశ్చర్యపరచింది (మత్తయి 7:28, 29; 22:23; మార్కు 1:22; యోహాను 7:46). [39]ప్రభువు పట్ల నజరేతులోని ప్రజలు ఎలా స్పందించారో ఆలోచించు (మత్తయి 13:54). [40]యూదుల మగ శిశువులు 8వ దినాన సున్నతి చేయబడ్డారు – అది సబ్బాతు దినమైనా సరే (లేవీ. 12:3).

[41]“మీరు నన్ను ఎరుగుదురు, నేనెక్కడి వాడనో ఎరుగుదురు” అని యేసు అనడంలో వారు ఎరుగరనే భావంతోనే ఉపయోగించారు. [42]“గ్రీసు దేశస్థులలో చెదరిపోయిన వారియొద్దకు వెళ్లి గ్రీకు దేశస్థులకు బోధించునా? – అంటే గ్రీసు దేశస్థుల మధ్యనున్న యూదులకు బోధించునా? అనేది వారి ప్రశ్న కాబోలు (35 వ.). [43]“కడుపులోనుండి” అని ఆది భాషలో ఉంది, కాని అంతరంగ పురుషునిలోనుండి అని భావం. [44]ఆరంభమయ్యే “జీవజలము” వివరణ చూడు. [45]జన సమూహమునకు ధర్మశాస్త్రమెరుగనివారని, శాపగ్రస్తులని వారన్నారు (ద్వితీ. 27:26). ఇంతకు వారే సమస్య అని తెలిసికోలేనంతగా మత నాయకులు గుడ్డివారైయున్నారు. [46]కనీసం ఒక్క ప్రవక్త, యోనా, గలిలయనుండి వచ్చాడు (2 రాజులు 14:25). పాత నిబంధనను ఎరుగనితనాన్ని, యేసు జన్మస్థానాన్ని ఎరుగనితనాన్ని పరిసయ్యులు బయలుపరచుకున్నారు (యోహాను 9:29) దాన్ని అంగీకరించారు. [47]నీకొదేము ప్రభువు పక్షంగా బహిరంగంగా మాట్లాడాడు. తన విశ్వాసంలో పురోభివృద్ధి కన్పిస్తుంది. యోహాను 3, 7లకు తేడా ఉంది. [48]ఈ మధ్యకాలంలో దేవుని కరుణాహస్తముచేత ఆయన కాపాడబడ్డాడు. జనసమూహములో కొందరు విశ్వసించినందున శత్రువులు భయపడ్డారు. [49]ఆయన ఏమి వ్రాశారో నేలమీద లేఖనం చెప్పడంలేదు గనుక ఊహ అనవసరం. [50]కెద్రోను వాగుకు అడ్డంగా, ఒలీవల కొండ పట్టణానికి తూర్పుగా ఉంటుంది.

[51]“నేనును శిక్షవిధింపను” అనే వివరంకొరకు – ట్రూత్ ఫర్ టుడే జనవరి, 1989 చూడు.

## యెరూషలేములోని యూదులు

## (యోహాను 7:10-52)


| యెరూషలేములోని మత నాయకులు | యెరూషలేములో నివాసాలుగలవారు | కలగలుపుగానున్న శ్రోతలు (యితర ప్రాంతముల నుండి వచ్చిన యాత్రికులు) |
|---|---|---|
| "ప్రధాన యాజకులు, పరిసయ్యులు" (32, 45 వచనాలు) | "యెరూషలేమువారిలో కొందరు" (25 వ.) | "జనసమూహము" (20, 31, 32, 43) |
| "పరిసయ్యులు" (47, 48 వచనాలు) | | జనసమూహములు (12 వ.) |
| "యూదులు" (13, 15, 31) | | ప్రజలు (40 వ.) |

## పాలస్తీనాలోని అన్ని భాగాల్లో క్రీస్తు ముగింపు పరిచర్య

పాలస్తీనాలోని అన్ని భాగాల్లో క్రీస్తు ముగింపు పరిచర్య ఆరు మాసాలలో చుట్టి వచ్చింది. పర్ణశాలల పండుగనుండి క్రీస్తు సిలువవేయబడిన పస్కా పండుగవరకు, ఈ ఆరు మాసాల కాలంలో, క్రీస్తు పాలస్తీనా అంతట (ప్రత్యేకించి దక్షణ భాగంలో) ప్రయాణం చేశారు. అయితే, మాటి మాటికి ఆయన యెరూషలేముకు తిరిగి వచ్చేవారు. ఈ కాలాన్ని రెండు భాగాలుగా విభజింపవచ్చు: తరువాత యూదయ పరిచర్య – మరియు పెరయ పరిచర్య. తరువాత (చివరి) యూదయ పరిచర్యలో ఏమీ జరిగిందో యోహాను తెలిపాడు, పెరయా పరిచర్యకు ప్రాథమిక మూలంగా లూకా ఉన్నాడు.

ఈ కాలపు పరిచర్యను కాలక్రమంలో పెట్టిచూడడం కష్టం: ఒక విధంగా దీన్ని యిలా చూడవచ్చు. యేసు యెరూషలేముకు తిరిగి వచ్చుటను గూర్చి లూకా ముమ్మారు చూచిస్తాడు (లూకా 9:51; 13:22; 17:11). యోహాను మూడు పండుగలను గూర్చి తెలుపుతాడు: పర్ణశాలల పండుగ; దీనితో ఈ కాలం ప్రారంభమౌతుంది (యోహాను 7:2); ఈ కాలపు మధ్య భాగంలో ఆలయ ప్రతిష్ఠిత పండుగ వస్తుంది (యోహాను 10:22), చివరిగా పస్కా పండుగ (యోహాను 12:1). లూకా ప్రస్తావించినట్టు యెరూషలేమునకు ప్రభువు తిరిగివచ్చిన మూడు పర్యాయములలో ఈ పండుగలను జతచేయవచ్చు. ఈ సమచారాన్ని క్రమంగా సర్దుబాటు చేయడానికి యిది అనుకూలమైన పద్ధతి. అయితే కాలక్రమంలో సంభవాలను చూడాలనేది అంత ప్రాముఖ్యమైనది కాదన్న విషయం మనస్సులో ఉంచుకో, క్యాలండరు ప్రకారం దైవప్రేరేపితమైన లేఖకులు తమ వర్తమానాన్ని అనుక్రమపరచలేదు, కాని యేసునందు విశ్వాసాన్ని కలిగించాలన్న ఉద్దేశంతోనే వారు ఈ పని చేశారు (యోహాను 20:30–31 చూడు).

## యెరూషలేము పట్టణము




## యేసు పరిచర్య కాలపు పాలస్తీను

